GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 8-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్‌పై వేటు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అవినీతి ఆరోపణలతో పాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ వ్యవహారంపై 'నమస్తే'లో గత నవంబర్ 28న 'ఓల్డ్ సిటీ సీఐ వసూళ్ల దందా' శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన పోలీస్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. ఓ బరాత్‌లో ఆయుధాలు ప్రదర్శించిన కేసులో అసలు నిందితులను తప్పించి వేరే వ్యక్తులను ఈ కేసులో ఇరికించిన ఇన్‌స్పెక్టర్ సునీల్.. ఇందుకు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు నిర్ధారణ అయినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ క్రమంలో సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కుల్సుంపురా ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్‌గా మంగళహాట్ డీఐ మహేశ్వర్‌ను నియమించగా, ఆయన వెంటనే బాధ్యతలు చేపట్టారు.



2లో

# వలస ఓటర్లపై అభ్యర్థుల ఫోకస్

**ఓటరన్నా.. ఊరొచ్చి ఓటేయన్నా.. పోలింగ్ రోజున రప్పించేందుకు ప్రణాళికలు**

**రానుపోను ఖర్చులు.. స్పెషల్ ప్యాకేజీల ఆఫర్ ఇప్పటికే రంగలోకి దిగిన అభ్యర్థుల బృందాలు**



4లో

# ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చూడండి.. మార్పేంటో చూపిస్తా..!

# బీసీల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ప్రభుత్వాలకు కనబడడం లేదా ?

- సాయి చారి మృతికి తీవ్ర సంతాపం
- సాయి చారి మృతి వృధా కానివ్వం, గ్రామ గ్రామాన పోరాడి బీసీల హక్కులను సాధిస్తాం
- బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్
- స్వర్ణకారుల సంఘము పట్టణ అధ్యక్షులు ముత్తూజు రమేష్



2లో

# వలస ఓటర్లపై అభ్యర్థుల ఫోకస్

యాదాద్రి భువనగిరి:(క్రైమ్ మిర్రర్): ఓవైపు చలి గజ గజ వణికిస్తుండగా.. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంతో రాజకీయం వేడెకుతున్నది. పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సమరం ఊపందుకున్నది. ఎలాగైనా గెలిచేందుకు అభ్యర్థులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న వలస ఓటర్లపై అభ్యర్థులు దృష్టి సారించారు. ఎన్నికల్లో తమకు ఓట్లు వేసేందుకు చక్రం తిప్పుతున్నారు. ఓటేసేందుకు తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందుకయ్యే రానుపోను ఖర్చు భరిస్తామని హామీ ఇస్తున్నారు. కొందరు స్పెషల్ ప్యాకేజీలను ఆఫర్ చేస్తున్నారు.

**వలస ఓట్లపై నజర్**

పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. ఇప్పటికే తొలి విడత పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరినేది తేలింది. రెండు, మూడో విడత కూడా తుది దశకు చేరుకుంది. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల మద్దతుదారులు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల తేదీ కూడా దగ్గర పడుతున్నది. ఈ నెల 9న సాయంత్రం తొలి విడత ప్రచారం ముగుస్తుంది. 11న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మకంగా మారా యి. ఎన్నికల్లో ప్రతి ఓటూ కీలకంకానుంది. ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారం ఇతర పనుల పేరుతో అనేక మంది హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉంటున్నారు. ముఖ్యంగా భువనగిరి, ఆలేరు, పోచంపల్లి, చౌటుప్పల్, యాదగిరిగుట్ట, మోతూర్, రామన్నపేట, వలిగొండ, తురపల్లి, బొమ్మలరామారం తదితర మండలాలకు చెందిన అనేక మంది ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారు. వీళ్లంతా పండుగలు, పబ్బాలకు మినహా సొంతూర్లకు పెద్దగా రారు. ఇప్పుడు స్థానిక ఎన్నికలు కావడంతో ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లపై కూడా లీడర్లు దృష్టి పెట్టారు. ఏయే ప్రాంతాల్లో ఉన్నారు? ఎవరు ఉన్నారు? ఎంత మంది ఉన్నారు? అనే లెకలు తీశారు. ఓటరు జాబితా, ఫోన్ నంబర్లు సేకరించి, రెగ్యులర్‌గా కాల్ చేస్తున్నారు. తమ పార్టీ బలపర్చిన అభ్యర్థులకే ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. గ్రామానికి సంబంధించిన ఓటర్లు ఫలానా చోట అధికంగా ఉంటే ఆయా పార్టీల నుంచి ప్రత్యేకంగా మనుషులను పంపించి వారిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# బీసీల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ప్రభుత్వాలకు కనబడడం లేదా ?

**మంచిర్యాల, 7, (క్రైమ్ మిర్రర్):** బీసీల హక్కుల కోసం, ప్రభుత్వాలు హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, రాజకీయ పార్టీల మోసాలకు నిరసనగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సాయి చారి మృతి పట్ల మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ, స్వర్ణకారుల సంఘం తీవ్ర సంతాపం ప్రకటించింది, మంచిర్యాల జిల్లా పట్టణం లో బీసీ జేఏసీ, స్వర్ణకా రుల సంఘము ఆధ్వర్యంలో సాయి చారి మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ ని జగదాంబ కాంప్లెక్స్ చౌరస్తా నుంచి అర్చన టెక్స్టైల్స్ గుండా ఐబీ చౌరస్తా వరకు నిర్వహించి ఐబీ చౌరస్తా లో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ ఒడ్డేపల్లి మనోహర్, స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్ లు మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం, బీసీలకు ఇచ్చిన హామీలు అమలు కోసం గత రెండు సంవత్స రాలుగా పోరాటాలు చేస్తున్న, వందలాది నిరసనలు, ధర్నాలు, రాస్తా రోకోలు, , రాష్ట్ర బందులు, అనేక సభలు నిర్వహిస్తూ బీసీలంతా తమ గోడును చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఉద్యమం చేసిన చివరికి బీసీలకు నిరాశ మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు, బీసీల కోసం గతంలో ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన చివరికి చేదు అనుభవమే ఎదురైందని అన్నారు, ఎంతో ఆవేదనకు గురైన సాయి చారి పెట్రోలు పోసుకొని తాగల బెట్టుకొని, శరీరమంతా ఆహుతి అయితుండగా మరణించాడని అతని మరణం వృధా కాకుండా బీసీల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తామని ప్రకటించారు, తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలర్పించింది పోరాటాలు చేసింది బీసీలేనని ఆనాడు శ్రీకాంతాచారి మరణం తెలంగాణ ఉద్యమాన్ని తట్టి లేపిందని నేటి సాయి చారి ఉద్యమం కూడా బీసీల పోరాటాన్ని రగిలిస్తుందన్నారు. గ్రామ గ్రామాన పోరాటాన్ని ముమ్మరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు నీలి శ్రీనివాస్, నరెడ్ల శ్రీనివాస్, కొండిల్ల శ్రీనివాస్ అడిచర్ల సాగర్, లింగన్న పేట విజయ్, స్వర్ణకారుల సంఘము జిల్లా అధ్యక్షులు మట్టెల రమేష్ అంబేద్కర్ సంఘం మహిళా నాయకురాలు మద్దెల భవాని ,మంచిర్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి బాణాల క్రాంతి గౌరవ అధ్యక్షుడు కొండరన్నయ్య, సింగరేణి బీసీ అసోసియేషన్ నాయకులు బద్రి భూచ్చయ్య, జైపూర్ బీసీ జేఏసీ వేముల మల్లేష్, శ్రీరాంపూర్ బీసీ జేఏసీ నాయకులు నాగరాజు, వేముల కిరణ్, మందమర్రి బీసీ జేఏసీ నాయకులు తడిగొప్పుల రవి రాజా, ఎండి కలీం, స్వర్ణ కారుల సంఘము నాయకులు రాచర్ల గద్దం బ్రహ్మచారి కోశాధికారి రెండోది రాజేష్ బొజ్జ తిరుపతి శోభన్, ప్రవీణ్, రమేష్ సుబ్రహ్మణ్యం. హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణికి అనుబంధ సంస్థలుగా సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

**మంచిర్యాల,(క్రైమ్ మిర్రర్):** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా గ్రీన్ ఎనర్జీ మరియు క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుకు పేర్లను రిజర్వు చేయించింది. దేశ విదేశాల్లో చేపట్టనున్న సోలార్ విద్యుత్తు తదితర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్ల నిర్వహణ కోసం సింగరేణి గ్రీన్ ఎనర్జీ కంపెనీ లిమిటెడ్ అనే పేరుతో ఒక అనుబంధ సంస్థ పేరును, అలాగే విదేశాలలో ఖనిజాల తవ్వకం ముఖ్యంగా కీలక ఖనిజాలు,రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తదితర వ్యాపారాల నిర్వహణ కోసం సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే పేరుతో మరొక అనుబంధ సంస్థ రిజర్వు చేయించడం జరిగింది. గత నెలలో ఈ రెండు అనుబంధ కంపెనీల పేర్ల కోసం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ కు అనుబంధంగా ఉన్న రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లో దరఖాస్తు చేయగా ఇటీవల ఈ రెండు పేర్ల రిజర్వేషన్ కు అనుమతిని మంజూరు చేస్తున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశంలో సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ప్రత్యేక చొరవ, కృషితో ఈ రెండు అనుబంధ కంపెనీలను ఏర్పాటు దిశగా పేర్లను రిజర్వు చేసుకునే ప్రక్రియ పూర్తయింది. కాగా ఈ రెండు కొత్త అనుబంధ సంస్థల ఏర్పాటుపై కేంద్ర బొగ్గు శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అండర్ సెక్రెటరీ ప్రదీప్ రాజ్ నయన్ సింగరేణి సంస్థకు లేఖ రాశారు. సింగరేణి సంస్థ రెండు అనుబంధ సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్న విషయాన్ని గుర్తిస్తున్నామని, ఆ సంస్థలు లాభదాయకంగా వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తున్నట్లు తెలిపారు. మొత్తం మీద చూస్తే గత 13 దశాబ్దాలుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరుతో మాత్రమే నడుస్తున్న కంపెనీ ఇప్పుడు మరో రెండు అనుబంధ సంస్థలతో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని పలువురు భావిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థిని మృతి

పీర్జాదిగూడ, డిసెంబర్7: రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థిని మృతి చెందింది. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోట చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%%సిరిసిల్ల పట్టణం, శివానగర్‌కు చెందిన దాసరి బాస్కర్ కూతురు హాసిని (18) ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతూ హాస్టల్‌లో ఉంటుంది. కాగా శనివారం తన స్నేహితుడు అక్షయ్‌తో కలిసి బుల్లెట్ బైక్‌పై ఉప్పల్‌కు వెళ్లారు. తిరిగి రాత్రి 2 గంటల సమయంలో ఘట్‌కేసర్ వైపు వస్తుండగా నారపల్లి జైన్ అపార్ట్‌మెంట్ సమీప ప్రాం తంలోకి రాగానే బైక్ అదుపు తప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో వెనుకాల కూర్చున్న హాసిని తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. స్వల్ప గా యాలైన అక్షయ్ సికింద్రాబాద్‌లోని ప్రైవే టు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కొడవటూర్ సర్పంచ్ గా మిన్నలాపురం శ్యామల జలంధర్ రజక ముద్దుబిడ్డను గెలిపించుకొని అభివృద్ధి చేసుకుందాం ? గోపి రజక

- ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న
- విద్యావంతులైన మిన్నలాపురం శ్యామల జలంధర్ గెలుపు అభివృద్ధికి మార్పు
- బ్యాట్ గుర్తుకే మన ఓటు



**బచ్చన్నపేట్, డిసెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** కొడవటూర్ గ్రామ అభివృద్ధి చేసుకోవాలంటే విద్యావంతులైన ఊరి సమస్యల పట్ల అవగాహన ఉన్న మిన్నలాపురం శ్యామల జలంధర్ ను గెలిపించుకొవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం కొడవలూరు గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న పాల్గొన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మిన్నలాపురం శ్యామలను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కొడవలూరు గ్రామ ప్రజలను కోరారు. మిన్నలాపురం శ్యామల జలంధర్ మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే మిన్నలాపురం శ్యామల జలంధర్ (బ్యాట్ గుర్తు)అనే నన్ను గెలిపించుకుంటే వృద్ధుల పింఛన్లు, రేషన్ కార్డులు,మహిళల కోసం స్వయం ఉపాధి శిక్షణలు ,యువత కోసం క్రీడా మైదానం, కంప్యూటర్ శిక్షణలు , ప్రతి వాడకు సీసీ రోడ్లు , రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్ పై 90% సబ్సిడీ అవగాహన, ప్రభుత్వ పాఠశాలలను స్మార్ట్ క్లాస్ రూములుగా మార్చడం, గ్రామంలో నెలకు ఒక్కసారి హెల్త్ క్యాంపులు ,డిజిటలైజేషన్ గ్రామంగా మార్చడం, లైబ్రరీ ఏర్పాటు చేస్తామని సర్పంచ్ గా గెలిపిస్తే రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని వారన్నారు. ప్రచారంలో గ్రామ పెద్దలు, యువకులు , రాజకీయ నాయకులు రజక కులస్తులు పాల్గొన్నారు

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా!

- మార్చాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
- గ్రామంలో పుట్టిన ఆడబిడ్డ పేరుమీద రూ. 7వేలు డిపాజిట్
- మార్చాల గ్రామ స్వతంత్ర అభ్యర్థి తలసాని వెంకట చలమారెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నన్ను ఆశీర్వదించండి.. మార్చాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కల్వకుర్తి మండలంలోనే మార్చాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని స్వతంత్ర అభ్యర్థి వెంకట చలమారెడ్డి కోరారు. కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాలా గ్రామంలో వెంకట చలమారెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు గడపగడపకు తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఆదివారం మార్చాలా పరిధిలోని కాటన్ మిల్లు వద్ద ఆయన ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో రిమోట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. తాను మార్చల గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన తర్వాత గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డ పేరు మీద 7 వేల రూపాయలు డిపాజిట్ చేస్తానని చెప్పారు. మార్చాల గ్రామాన్ని విద్య, వైద్యం, ఉపాధితో పాటు మౌలిక వసతులు కల్పించి మార్చాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. గ్రామంలో ఏళ్లకాలంగా అపరిష్కృతంగా ఉన్న స్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం చేకూరుస్తానని చెప్పారు. గ్రామంలో నిఘా వ్యవస్థలో భాగంగా యువత పెడదారిన పడకుండా నిరంతరం పర్యవేక్షణ జరిగే విధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో నిరుపయోగంలో ఉన్న పాత ప్రభుత్వ భవనాలను పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. గ్రామ పంచాయతీలో వైకుంఠధామ రథం తో పాటు ఫ్రీజర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి పెడదారి పట్టకుండా వారికి కౌన్సిలింగ్ ఇప్పిస్తామని తలసాని వెంకట చలమారెడ్డి తెలిపారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన గ్రీస్ వుడ్ పాఠశాల విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మేళాలో మహాదేవ్ పూర్ గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు రాష్ట్రస్థానంకి ఎంపికయ్యాయి, విద్యార్థులు ఎస్.వి మధుప్రియ తయారుచేసిన రిక్రియేషనల్ మాథమాటిక్స్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం విశేషం అంతే కాకుండా గ్రీన్ ఎనర్జీ ప్రదర్శనతో సిహెచ్. అమని, మరియు కె సాత్వక రెండవ బహుమతి ఎమర్జింగ్ టెక్నాలజీ తయారుచేసి శ్రీయన్ దెబనాథ్, సిహెచ్ నిషిత్ రెడ్డి మూడవ బహుమతితో తమ మేధస్సుతో సమాజానికి ఉపయోగపడే విధంగా ఆవిష్కరణలు ఉత్పత్తి చేసే మూడు బహుమతులను జిల్లా విద్యాధికారి ఎమ్. రాజేందర్ గారి చేతుల మీదుగా అందుకోవడం పట్ల ఈయానికి విద్యార్థులను మరియూ సైన్స్ గైడ్ టీచర్లను పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ అకుతోట రాజకుమార్ అభినందిచడం జరిగింది.




# గొంతమ్మ గుట్టను సందర్శించిన 'అయ్యప్ప మాలధారణ భక్తులు'



- కాకతీయుల కాలం నాటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశం
- కొండ పైభాగంలో కుంతీదేవి కొలను

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశం అయిన గొంతెమ్మ గుట్ట (కొండ ప్రాంతం..) ప్రాంతాన్ని మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన అయ్యప్ప మాలధారణ భక్తులు సందర్శించారు. అందమైన ప్రకృతి దృశ్యాలతో కాకతీయుల కాలం నాటి కోట శిథిలాలు కనిపిస్తాయి. ఇక్కడ పాత కోట గోడలు, పురాణ గాథలు, అందమైన అడవి, ఎత్తైన కొండలు ఉన్నాయి. కాకతీయుల కాలం నాటి చారిత్రక ఆనవాళ్లు కూడా ఈ గుట్టలో కనిపిస్తాయి. ఇక్కడ లక్ష్మీదేవర జాతర వంటివి వైభవంగా జరుగుతాయి, దీనికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. ప్రకృతి అందాలను, కొండ పైభాగంలో ఉన్న కొలనును కుంతీదేవి కొలను అంటారు. ఇందులో అన్ని కాలాల్లో నీరు ఉంటుంది. ఈ నీటిని తీసుకొని వెళ్లి పంటలపై చల్లితే పంటలకు తెగుళ్లు సోకకుండా మంచి పంట దిగుబడి వస్తున్నదని సమీప గ్రామాల రైతుల నమ్మకం. ప్రతీ సంవత్సరం కొలనులోని నీటిని తీసుకొని వెళ్లి పంటలపై చల్లుతారు. చారిత్రక నేపథ్యాన్ని ఇష్టపడేవారికి ఇది మంచి పర్యాటక ప్రదేశం.

# నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామ రూపురేఖలు మారుస్తా

- బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి చేర్యా దానయ్య



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చేర్యా దానయ్య యొక్క బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు.వార్డు మెంబర్లుగా రాధారపు భాగ్యలక్ష్మి బైరు మల్లేశం పబ్బు సువర్ణ లను మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.నేను గ్రామ సర్పంచ్ గా గెలిచాక గ్రామంలోని సమస్యలను అన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని వాగ్దానం చేస్తున్నాను. గ్రామ అభివృద్ధి నా లక్ష్యం నా ఆశయం సేవ చేయడమే నా జీవిత ఆశయం మీ అందరి సహకారంతో ఒక్కసారి నాకు గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా గ్రామ రూపురేఖల్ని మారుస్తా అని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జినుకల జనార్ధన్ కాంగ్రెస్ లో చేరిక



**సంస్థాన్ నారాయణపూర్, డిసెంబర్ 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం మల్లారెడ్డిగూడెంలో బిజెపి బిఆర్ఎస్ ల నుండి కాంగ్రెస్ లోకి చేరికలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జనకల జనార్ధన్, వార్డ్ మెంబర్ సిరిపంగి పెద్దులు తో పాటు పలువురికి కాంగ్రెస్ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఈశ్వర చారి కి కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకై ప్రాణ త్యాగం చేసిన సాయి ఈశ్వర చారి కి సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు దాసరి బాబు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి సాయి ఈశ్వర చారి కి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు బీసీలకు ఇవ్వవలసిన రిజర్వేషన్లు ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడాని తట్టుకోలేక మనోవేదనకు గురై ఈశ్వర చారి ఆత్మబలిదానం చేసుకున్నాడని అతని మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలుపుతూ, వివిధ పార్టీలలో ఇతర వివిధ సంఘాలలో పనిచేస్తున్న బీసీ నాయకులు అందరూ ఐక్యతతో బీసీలకు దక్కవలసిన 42 శాతం రిజర్వేషన్లను సాధించుకోవాలని ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు తెలిపారు.

## నెంబర్ ప్లేట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07:** భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్లో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులంతా వారి నెంబర్ ప్లేట్లను సరిగ్గా కనిపించేలాగా బైకులపై వేసుకొని రోడ్లపై తిరగాలని తెలిపారు, నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.



# ఒక్కసారి ఛాన్స్ ఇచ్చి చూడండి.. మార్పేంటో చూపిస్తా..!





- పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటాం..
- కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్

**క్రైమ్ మిర్యాల ప్రతినిధి, వేములపల్లి:** ఒకసారి ఛాన్స్ ఇచ్చి చూడండి పుట్టిన ఊరు రణం తీర్చుకుంటా, మార్పు అంటే ఏమిటో మీ కండ్ల ముందే చూపిస్తానని లక్ష్మీదేవిగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఎలకేటి భరత్ అన్నారు... ఆదివారం నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ... నేను పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, ఒక్కసారి సర్పంచిగా నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధిని మీ కండ్లకు చూపిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఎవరైనా ఇలానే మాట్లాడతారని అనుకోవద్దు, ఒక్కసారి నన్ను ఆశీర్వదించి చూడండి మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎలా నిలబెట్టుకుంటానో మీరే చూస్తారు కదా అన్నారు.. అందరూ నాయకులు వేరు నేను వేరు నేనేదో ఊరుని అడ్డం పెట్టుకొని సంపాదించాలని ఉద్దేశంతో ఈ అవకాశాన్ని అడగడం లేదన్నారు.. నేను చిన్నప్పటి నుండి చూస్తున్నా గ్రామంలో చేయవలసినటువంటి అభివృద్ధి ఇప్పటికీ అలానే ఉండిపోతుంది అన్నారు. అప్పుడప్పుడు నాకు మనసుకు అనిపిస్తూ ఉంటుంది గెలుస్తారు అభివృద్ధిని మర్చిపోతారు ఎందుకు అని అనిపిస్తుంది.. నేను సర్పంచిగా ఉంటే గ్రామంలో ఎలా అభివృద్ధి చేయాలో అనుకున్నాను అంతకు మించి అభివృద్ధిని చూపిస్తానని హామీ ఇచ్చారు.. కావున గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఉంగరం గుర్తు మీద మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో నన్ను ఆశీర్వదిస్తారని కోరుతున్నా అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు..

# భర్త చందు గెలుపు కై భార్య విస్తృత ప్రచారం

- మూడోసారి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం
- సారపాక పంచాయతీలో జోరుగా ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తంగా మారాయి. పంచాయతీలో ఐటిసి కంపెనీ ఉండడంతో అభ్యర్థులందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ ఎన్నికల్లో పాల్గొంటున్నారు. అందరికీ భిన్నంగా స్వాతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న ధారావత్ చందు నాయక్ గెలుపు కొరకు వారి సతీమణి విజయలక్ష్మి విస్తృతంగా సారపాక పంచాయతీలో వాడవాడకి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా భర్త చందు నాయక్ గత రెండుసార్లు సారపాక పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందారని ఏడు సంవత్సరాలుగా ఎన్నికలు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మూడవసారి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని ఇటువంటి సదవకాశాన్ని వినియోగించుకొని ప్రజల ఆశీస్సులతో మూడోసారి సర్పంచ్ గా గెలుపొంది తీరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అడుగడుగునా హారతులు పడుతూ మీరే కావాలి మీరే రావాలి అంటున్న సారపాక ప్రజలు. ప్రతి గ్రామంలో ఈ ఏడు సంవత్సరాలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలియజేస్తున్నారని వారి



సమస్యలని గెలుపొందిన వెంటనే చందు నాయక్ పరిష్కరిస్తారని వారు ప్రజలకు హామీ ఇచ్చారు మామ ధారావత్ రాజు 20 సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగారని అటువంటి కుటుంబంలో నా భర్త చందు నాయక్ రెండుసార్లు సర్పంచ్ గా గెలుపొందారని మూడోసారి హ్యాట్రిక్ దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తున్నారని క్రికెట్ బ్యాట్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన చందు నాయక్ సతీమణి ధారావత్ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో స్వాతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వార్డ్ నెంబర్లు చందు నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి దీవించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కనికారపు రాము

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కనికారపు రాము యొక్క కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. సర్పంచ్ గా గెలిచాక గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలైన మార్కెట్ యార్డ్ నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కరెంటు పోల్స్ వేపియడం కృష్ణ వాటర్ పైప్ లైన్లు వేయించడం వృద్ధాప్య పింఛన్లు వికలాంగుల వయోవృద్ధుల



పింఛన్లు ఇప్పించడం,సీసీ కెమెరా ఏర్పాటు చేయించడం గ్రంథాలయం జిమ్ ఏర్పాటు చేయించడం క్రీడా ప్రాంగణం క్రీడా వస్తువుల ఏర్పాటు గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వార్డ్ మెంబర్ గా కాశమల్ల శేఖర్ ను అత్యధిక మెజార్టీగా గెలిపించగలరని కోరడం జరిగింది. మమ్మల్ని ఆశీర్వదించి దీవించండి,అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా అని అన్నారు.

# విలీనానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ కార్పొరేషన్ ను జిహెచ్ఎంసిలో విలీనంలో భాగంగా చార్మినార్ జోన్ లో విలీన నిర్ణయానికి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ఆదేశాల మేరకు బడంగ్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విలీనానికి వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున సంతకాల సేకరణలో పాల్గొని తమ నిరసనలను తెలియజేశారు. ప్రజా అభిప్రాయాన్ని, నియోజకవర్గ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బడంగ్పేట్ ప్రజల విజ్ఞాపనను ప్రభుత్వం గౌరవించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిచో ప్రజల ఆశయాలను కాపాడడానికి ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్ బంగారు అనితప్రభాకర్, గౌర రమాదేవి శ్రీనివాస్, చిత్రం శ్రీనివాస్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రాజు, క్యారగిరి అరవింద్, ప్రభాకర్, అంకంగారి శ్రీనివాస్ గౌడ్, భువనచంద్ర, శ్యామ్ రావు, ప్రవీణ్ గౌడ్ పవన్ కుమార్, యాదిరెడ్డి, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో బిఆర్ఎస్ కూటమి ప్రచార జోరు

**సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలిసిన మానే**

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 07:** సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జెఎసి మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మానే రామకృష్ణ, కూటమి వార్డు సభ్యులు ఆదివారం భద్రాచలం పట్టణంలో ప్రచారాన్ని హోరెత్తించారు. అన్ని ప్రధాన కూడళ్ళలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. భద్రాచలం పట్టణ సమగ్ర అభివృద్ధికి తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ఓటర్లకు హామీ ఇచ్చారు. పట్టణంలోని 20 వార్డుల్లో కూడా జోరు ప్రచారం కొనసాగింది. సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులను కలుసుకొని మానే రామకృష్ణ ఓట్లను అభ్యర్థించారు. అదేవిధంగా వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్, సిపిఎం, గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు



# బీసీ లకు42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిరాకరించిన పాలక పార్టీల కుట్రలకు వ్యతిరేకంగా ఆత్మబలిదానం

**చేసుకున్న సాయి ఈశ్వర్ చారి ఆత్మకు శాంతి చేకురాలి తెలంగాణ బీసీ జేఏసీ ఖమ్మం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , ఆ దిశగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడంలో విఫలమై నా బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకత్వం విఫలమైందని నా బీసీ ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో అన్యాయం జరిగిందని ఆవేదనతో కలత చెందిన ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకొని మరణించడం జరిగింది . ఆయనకు నివాళిగా తెలంగాణ బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పూలే ప్రాంగణం నుండి మయూరి సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ ర్యాలీకి బీసీ జేఏసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పెరుగు వెంకటరమణా యాదవ్ అధ్యక్షత వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీసీ ఉద్యమా నాయకులు డాక్టర్ కె వి కృష్ణారావు, మేకల సుగుణ రావు , పిండిపోలు రామ్మూర్తి బిసి జేఏసీ , బత్తిని మధు గౌడ్ , నరేందర్ విద్యావంతుల వేదిక , విజయ్ తెలంగాణ పీపుల్స్ జేఏసీ , కాకి భాస్కర్ స్పర్శ అధ్యయన వేదిక , బెజ్జంకి ప్రభాకర చారి టీఎన్జీవో , నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడు ఎలమందల జగదీష్ , విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు వసంత బాబు , తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు బచ్చుల పద్మాచారి , బద్రు నాయక్ నంగారా బేరి రాష్ట్ర నాయకులు , దాసరి శ్రీనివాస్ మాల మహానాడు , పాపారావు చారి , కొరివి ధనలక్ష్మి బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు , పోతురాజు రమాదేవి , నాగేశ్వరరావు



యాదవ్, పుల్లయ్య చారి, రమేష్ యాదవ్, అనిల్ యాదవ్, చిన్నోజి పుల్లయ్య చారి,మోతుకూరి వెంకటాచారి, నరేష్ చారి, దరిపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు . పూలే విగ్రహం దగ్గర అమరుడు సాయి విశ్వనాచారి మృతికి సంతాపాన్ని ప్రకటించారు . బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈశ్వర చారి స్పూర్తి తోటి మరో ఉద్యమాన్ని నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు . 42% బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో యువ నిరాకరించిన కాంగ్రెస్ , బిజెపి పార్టీల అవకాశవాద వైఖరికి నిరసనగా ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకున్నాడు . ఇప్పటికైనా కాంగ్రెస్ , బిజెపి పార్టీలు స్పందించి న్యాయబద్ధంగా ఆలోచన చేసి ఇప్పుడు జరుగుతున్నటువంటి శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టే బిల్లును ప్రవేశపెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .

# మీకు సేవ చేయటానికి వస్తున్న నన్ను ఆశీర్వదించండి: గుత్తి చెన్నయ్య



**ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి సర్పంచ్ అభ్యర్థి :గుత్తి చెన్నయ్య**

**క్రైమ్ మిర్రర్ షాబాద్:**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ గ్రామంలో ఎన్నికల ప్రచారం హెురహెురిగా నిర్వహిస్తున్నారు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ఈ యొక్క ఎన్నికల ప్రచారంలో పాల్గొని వాడవాడకు, ఇంటింటికి తిరుగుతూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుత్తి చెన్నయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో తిమ్మారెడ్డిగూడ గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుత్తి చెన్నయ్య మాట్లాడుతూ... ఈ యొక్క ఎన్నికలలో నాకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపిస్తే గ్రామ ప్రజల యొక్క సేవ చేయడానికి నేను ఎప్పుడు ముందుంటానని వారి యొక్క సమస్యలను నా సమస్యలుగా పరిగణించి పరిష్కరిస్తానని అలాగే మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో వీధి దీపాలు కానీ, రోడ్లు, అండర్ డ్రైనేజ్, త్రాగునీరు, వ్యవస్థలపై ఎక్కువ దృష్టి సారిస్తానని అలాగే గ్రామంలో ఉన్న నిరుపేద ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటానని మనవి చేస్తున్నానని తెలిపారు అలాగే నిరుపేదలైన పేద ప్రజలకు ఇల్లు లేని పేద ప్రజలకు ప్రభుత్వం తరఫున ఇండ్లను కేటాయించే విధంగా కృషి చేస్తానని ఎన్నికల సందర్భంగా హామీ ఇస్తున్నానని అయన తెలిపారు. కావున మన గుర్తు ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని అభ్యర్థిస్తున్నట్లు అభ్యర్థి గుత్తి చెన్నయ్య తెలిపారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమాన్ని ఉదయం నుంచే ప్రారంభించడం జరిగింది . ఇంటింటికి తిరుగుతూ ఓటరుకు తమ గుర్తును చూయిస్తూ మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుకే వేయాలని అభ్యర్థిస్తూ ప్రతి ఇంటి ఇంటికి ప్రచారాని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, తాజా మాజీ ఎంపీటీసీ గుత్తి సునీత రామస్వామి, మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతల, వార్డు మెంబర్లు మరియు గుత్తి రాజు, గుత్తి రవీందర్, గుత్తి శ్రీహరి, గుత్తి గోపాల్, జీవాల బుచ్చయ్య,రోటికాడి రవి, మద్దూరి హరీష్, మద్దూరి సురేష్, గుత్తి రంగయ్య, గుత్తి భీమయ్య, మద్దూరి రాములు, సత్యయ్య, నర్సిములు, జంగయ్య, వెంకట్, పులిమామిడి బాలరాజ్, సత్యనారాయణ, మల్లేష్, ఇతర గ్రామ ప్రజలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే నా లక్ష్యం సేవ చేయడమే నా జీవిత ఆశయం



కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి శైలజా లింగారెడ్డి

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుట్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భీమిడి శైలజా లింగారెడ్డి యొక్క బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వార్డు మెంబర్లుగా మాదుగుల యాదగిరి వీసం శారద బంధారపు సంతోష్ గౌడ్ మీసాల నరసింహ మీసాల శంకరయ్య దుబ్బ మమత మీసాల సుధాకర్ బంగారి అంజలి బంగారి మైపాల్ గూడూరు రాఘవరెడ్డి లను అధిక మెజార్టీతో గెలిపించాలని,మేము సర్పంచ్ గా గెలిచాక స్వర్గపురి వాహనాన్ని ఏర్పాటు చేస్తానని, గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా మేము అధికార పార్టీ నుంచి బరిలో దిగుతున్నాము మీరందరూ మమ్మల్ని ఆశీర్వదించి దీవించి అధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరారు.

# నన్ను ఆదరించి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుట్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సోలిపురం రమణమ్మ జనార్దన్ రెడ్డి యొక్క లేడీస్ పర్సు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచిగా గెలిచాక గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని అన్నారు.వృద్ధాప్య వితంతువులకు వికలాంగులకు పింఛన్లు,రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయించడం,మండలంలోనే గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు.మా పార్టీ నుండి వార్డు మెంబర్లుగా గుండు స్వామి వీసం మహేశ్వరి బంధారపు రజనీకాంత్ మీసాల స్వామి గుళ్ళం లావణ్య మీసాల భాగ్యలక్ష్మి మీసాల నరేష్ కందుకూరి పారిజాత కొయ్యడ ప్రతాప్ గౌడ్ గంధంమల్ల శ్రీనివాస్ లను మీఅమూల్యమైన ఓటును వేసి అధిక మెరిట్తో గెలిపించగలరని కోరుచున్నాము.



# ఖమ్మం క్రెడాయ్ ప్రాపర్టీ షో: నగర రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు దిక్సూచి – తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** నేడు ఖమ్మం నగరం ఎస్.ఆర్ %డ% బి.జి.ఎన్.ఆర్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన క్రెడాయ్ ప్రాపర్టీ షో కు హాజరైన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "ఇది కేవలం స్టాల్ల ప్రదర్శన మాత్రమే కాదని, ఇది ఖమ్మం రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రస్తుత స్థితిని, నగర అభివృద్ధి దిశను స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా ఖమ్మం నగరం రూపురేఖలు ఏ విధంగా మారుతున్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఖమ్మం ప్రజల గృహ అవసరాలకు అనుగుణంగా, నిర్మాణం ప్రారంభ దశ నుండి తుది దశ వరకు అవసరమయ్యే వివిధ రకాల ఉత్పత్తులు, సాంకేతికతలు ఇక్కడ ప్రదర్శించబడ్డాయి. బిల్డర్లు, డెవలపర్లతో పాటు, వారికి కావాల్సిన టెక్నాలజీని, నిర్మాణ సామగ్రిని సరఫరా చేసే అనుబంధ సంస్థలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. ఈ ప్రదర్శనలో నాణ్యతతో కూడిన నిర్మాణ వస్తువులు, భద్రతను పెంపొందించే అత్యాధునిక ఎక్విప్‌మెంట్, వైరింగ్ సొల్యూషన్స్ వంటివి దృష్టిని ఆకర్షించాయి. ఈ ప్రదర్శన చూసి తాను వ్యక్తిగతంగా



చాలా ఇంప్రెస్ అయ్యానని ఆయన తెలిపారు. ఖమ్మం అభివృద్ధికి కృషి చేస్తూ, తమ వ్యాపారాలను విస్తరిస్తున్న అన్ని కంపెనీల యజమానులు, నిర్వాహకులు మరింతగా రాణించాలని తాతా మధుసూదన్ ఆకాంక్షించారు. ఈ విజయవంతమైన క్రెడాయ్ ప్రాపర్టీ షో నిర్వహణకు కృషి చేసిన నిర్వాహక కమిటీ సభ్యులు బండి కిషోర్, వేముల కిరణ్, వెంకటేశ్వరరావు, సురేష్, నగేష్, ప్రసాద్, చావా రాము, వినయ్ చౌదరి సహా అందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అమర్, ముత్యాల వెంకటప్పారావు, దొండేటి అశ్వినీ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం సంఘం అధ్యక్ష పీఠం గౌడీ అమర్నాథ్ కైవసం



**బాలానగర్, డిసెంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** మేడ్చల్-మల్కాజిగిరి మాలజంగం మహేశ్వర సంఘం (2025-27) నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం బాలానగర్‌లోని రాజు కలనీ జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్‌లో ఉత్తేజభరిత వాతావరణంలో జరిగాయి. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా పెద్ద సంఖ్యలో సంఘం సభ్యులు తరలిరావడంతో పోలింగ్ కేంద్రం సందడిగ మారింది. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర మాలజంగం మహేశ్వర సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బాల సిద్దయ్య, అడ్వైసర్ పురం శివశంకర్, ప్రధాన కార్యదర్శి తాలూకా రాజశేఖర్ పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడు పర్స శ్యామ్ రావు ప్రధాని ఎన్నిక అధికారిగా వ్యవహరించారు.

**హోరాహోరీ పోరు, 56 ఓట్ల తేడాతో విజయం:**

సంఘంలో మొత్తం 480 కుటుంబ ఓట్లు ఉండగా, 321 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం మొత్తం రెండు ప్యానెళ్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోరులో బాలానగర్ నివాసి గౌడీ అమర్నాథ్ నేతృత్వంలోని ప్యానెల్ విజయం సాధించింది. అమర్నాథ్ తన సమీప ప్రత్యర్థి అయిన బొబ్బిలి రమేష్ పై 56 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా మాదరి రవి శేఖర్ 164 ఓట్లతో గెలుపొందారు. అనంతరం ఎన్నికల అధికారి గౌడీ అమర్నాథ్‌తో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంఘం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు.

**సభ్యుల సంక్షేమమే లక్ష్యం: గౌడీ అమర్నాథ్**

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గౌడీ అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నికలలో పాల్గొని తనను బలపరిచిన ప్రతి ఒక్క సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం సభ్యుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. మాలజంగం మహేశ్వర సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమని అమర్నాథ్ ఈ సందర్భంగా కోరారు.

# వెంకటాపురం గ్రామానికి సేవ చేయడమే నా ఆశయం నన్ను ఆశీర్వదించండి

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొత్త మల్లమ్మ వెంకటేశం**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కొత్త మల్లమ్మ వెంకటేశంను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటాపురం గ్రామ ప్రజలకు,మా అక్కచెల్లెళ్లకు అన్నదమ్ములకు,నేను వెంకటాపురం గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను.గ్రామ ప్రజలకి సేవ చేయడమే నా కోరిక నా ఆశయం ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలు మండలంలోనే వెంకటాపురం గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.మీ అందరి సహాయసహకారాలు,మీ ఆశీర్వాదాలు మాపై ఉంచి ఆశీర్వదించి,మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆపన్న హస్తానికి ఆయనే ఓ అడ్రస్

**ఇడెం శ్రీను సేవలకు లేదు కుడి-ఎడం**

**ఆయనకే పట్టం కట్టేందుకు సిద్ధమైన వెల్లంకి జనం**





**క్రైమ్ మిర్రర్, ప్రత్యేక ప్రతినిధి:** రామన్న పేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ చేనేత పారిశ్రామిక వేత్త ,అఖిల భారత పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఇడెం శ్రీను అంటేనే సామాజిక సేవ అనే పదం గుర్తుకు వస్తుంది. చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి పైకి వచ్చిన వ్యకిగా ఆయనకు పేద, మధ్యతరగతి ప్రజల కష్టసుఖాలు అన్ని తెలుసు. ఆయనకు గ్రామం అన్నా గ్రామంలోని ప్రజలన్నా ఎంతో ప్రీతి. తాను సంపాధించిన దాంట్లో ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఎప్పటికప్పుడు ఆలోచించే వ్యక్తి. ప్రస్తుతం సర్పంచి ఎన్నికల్లో తన భార్య రాధను బిజెపి బలపరిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దించారు. తాజా మాజీ సర్పంచి ఎడ్ల మహేందర్‌రెడ్డి సహకారంతో పాటు ప్రజల ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండటంతో ఆయన గెలుపు లాంఛనప్రాయంగానే మారిందని అంతా అనుకుంటున్నారు. ఇడెం స్వరూపా సేవా సంస్థ ద్వారా ఇప్పటికే ఆయన పలు సేవా, సహాయ కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని ప్రజలకు వాటర్ డ్రింకింగ్ క్యాన్లు, పేదలకు దప్పట్ల పంపిణీ, విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. గ్రామంలో స్వాగత తోరణాలు నిర్మించారు. పలు ఆలయాలకు దీపం నూనె అందిస్తూ వస్తున్నారు. ఏటా గ్రామ పంచాయతీ సిబ్బందికి దసరా పండగకు బట్టలు పెడతూ వస్తున్నారు. కరోనా సమయంలో పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పెళ్లిలు పేరంటాలకు తన వంతు సహాయ సహకారం అందిస్తున్నారు. చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి వల్లూరి ఫౌండేషన్ వారు జాతీయ బంగారు నంది అవార్డును ప్రధానం చేశారు. ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఈయన ఓ నేతన్న కథ అనే సీడీని కూడా ఆవిష్కరింప చేశారు. చేనేత సమస్యలపైన ఛలో డిల్లీ వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్తర అమెరికాలో జరిగిన ప్రపంచ పద్మశాలీ సదస్సుకు గౌరవ అతిథిగా ఈయనకు స్వాగత కూడా లభించింది. ఇలాంటి గొప్ప వ్యక్తిత్వం సేవా గుణం కలిగిన ఇడెం శ్రీనుకే తమ మద్దతు అంటు వెల్లంకి గ్రామ ప్రజలు ముక్త కంఠంతో అంటున్నట్లుగా తెలుస్తోంది. ఏ పదవి లేకుండానే ప్రజల బాగోగులు ఆలోచిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఇడెం శ్రీను ఇక సర్పంచిగా అవకాశం ఇస్తే అన్ని విధాల అండగా ఉంటాడని గ్రామ ప్రజలు చెబుతున్నారు.

# పురస్కారం అందుకున్న “వనగంటి’.

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన యువ రచయిత,గాయకులు వనగంటి వెంకటేశ్ ఆదివారం సూర్యపేట లో జరిగిన 159 వ శతాధిక కవి సమ్మేళనం,సాహితీ కవితోత్సవం లో పాల్గొని కవితాగానం చేసి శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ కత్తి మండ ప్రతాప్,ఈశ్వరి భూషణం,శ్రీనాధ మహాకవి వంశీయులు 13 వ తరం వారసులు కావూరి శ్రీనివాస శర్మ, శ్రీ శ్రీ కళా వేదిక సూర్య పేట జిల్లా అధ్యక్షులు వీరాచారి,వివిధ ప్రముఖులచే సన్మానం అందుకున్నట్లు,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుండి 200 మంది కవులు,కళాకారులు పాల్గొన్నారని వనగంటి వెంకటేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు.



# శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం



**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బోరబండ డివిజన్ పరిధిలోని రామాలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. శీను గురుస్వామి బృందం ఆధ్వర్యంలో పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్ప స్వామి నామస్మరణలు, భజనలతో ఆలయ పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యసంపన్నంగా, సుఖసంతోషాలతో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కుర్తి మైసమ్మ ఆశీర్వాదం తీసుకొని ప్రచారం మొదలుపెట్టిన పోతురాజు శ్రీనివాస్

**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలం కుర్తి గ్రామంలో గల ఆదివారం కుర్తి మైసమ్మ ఆశీర్వాదం తీసుకొని గ్రామంలో ప్రచారం మొదలుపెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతరాజు శ్రీనివాస్ అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి గ్రామంలో ప్రచారం మొదలుపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నన్ను గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ,గ్రామ ప్రజల సమస్యలు తీరుస్తానని తెలిపారు.కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల మహేందర్ రెడ్డి,సురేష్ పటేల్,బంజ సంతు,పుల్కంటి కృష్ణ,బాబా,ఎస్కె షాదుల్,పుల్కంటి రమేష్,నిరుడి రాజులు,మెకానిక్ సాయిలు,నిరుడి విట్టల్,గ్రామ మాజీ ఎక్స సర్పంచ్ ప్యాలారం మైసిరాం,పంతంగి పెద్ద సాయిలు,బ్యాగరి పెద్ద సాయిలు,బ్యాగరీ సాయిలు,గ్రామ యువకులు,గ్రామ మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఆస్తిపన్ను, నీటి పథకంపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి

**గండిపేట(క్రైం మిర్రర్):** ఆస్తిపన్ను, నీటి పథకంపై ఉపశమనం కోరుతూ శేరిలింగంపల్లి జోన్ ఫెడరేషన్ సభ్యులు ఆదివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వినతిపత్రం అందజేశారు. బండ్లగూడ జాగీరు ఆల్ కాలనీస్ ఫెడరేషన్, మణికొండలోని ఆర్‌డబ్ల్యుఏల ఫెడరేషన్ సభ్యులు, తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ సభ్యులు కొత్తగా విలీనం చేసిన మున్సిపల్ ప్రాంతాల నివాస సంక్షేమ ఫెడరేషన్లకు ప్రతినిధ్యం వహిస్తున్న బందం మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించారు. విలీనమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) ప్రాంతాలలో పౌర సౌకర్యాలు, పన్నుల గురించి ముఖ్యమైన విజ్ఞప్తులను సమర్పించారు. విలీనం చేయబడిన అన్ని జీహెచ్ఎంసీ ప్రాంతాలలో వార్షిక అద్దె విలువ(ఏఆర్‌వీ) పద్దతి ఆధారంగా యూనిఫాం ఆస్తిపన్ను నిర్మాణాన్ని అమలు చేయాలన్నారు. ప్రస్తుతం మూలధన విలువ(సీవీ) పద్దతితో పోలిస్తే ఈ పద్దతి గణనీయంగా తక్కువ భారం అని ప్రతినిధి బందం నొక్కి చెప్పారు. కొత్తగా విలీనమైన జీహెచ్ఎంసీ ప్రాంతాలలోని నివాసితులందరికి 20 వేల లీటర్ల ఉచిత తాగునీటి పథకాన్ని పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. తమ



సమస్యలను త్వరితగతిన స్పందించాలని మంత్రి ప్రభాకర్ వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ని సంప్రదించి ఆస్తిపన్ను, నీటి పథకం డిమాండ్లపై వేగవంతమైన సమీక్ష, అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిని మంత్రి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. మంత్రిని కలిసిన వారిలో రమణ, మహేష్, వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభన్, రాధాకష్ణ, రవిరాజా, మహేందర్‌రెడ్డి, రాజేందర్, ఆంజనేయుల తదితరులున్నారు.

# గణేష్‌నగర్‌లో 22 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంజూరు

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనుంజయ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు బస్తీలు, కాలనీల్లో పర్యటించి నిధులు మంజూరు చేయిస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనుంజయ్ అన్నారు. డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్ శ్రీ సైనాస్ గల్లీలో 22 లోలతో సీసీ రోడ్డు పనులకు మంజూరు చూపించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పూర్తి అయ్యేలా చూసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు



టి.ప్రేమ్‌గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, సానేం నర్సింగ్‌గౌడ్, యాదగిరిగౌడ్, బాస శ్రీనివాస్ నేత, వివేక్, గట్టయ్య, గోవిందు, వెంకటేశ్, రమేష్, కృష్ణ, హరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలి

**రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయిఈశ్వరచారి చిత్రపటానికి హైదర్‌గూడ చౌరస్తాలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి మోసం చేశారని అది జీర్ణించుకోలేని ఈశ్వరాచారి పెట్రోల్ పోసుకోని ప్రాణాలు వదలడం జరిగిందన్నారు. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. తమిళనాడు తరహా 60 శాతం రిజర్వేషన్ సాధించిన జయలలితని చూసి రేవంత్‌రెడ్డి చూసి నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్



కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడెం సుధాకర్, అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రావుల జగన్, పెంజర్ల వెంకట్‌రెడ్డి, జయానంద్‌రెడ్డి, రమేష్, అనురాధ, శ్రీకాంత్‌చారి, మల్లేష్‌చారి, లక్ష్మికాంత్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, బాలకృష్ణ, విజయ, స్వామి, సతీష్, రాంభూపాల్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మెహందీ పోటీల్లో ప్రతిభచూపిన వారికి బహుమతుల ప్రధానం

**గండిపేట(క్రైం మిర్రర్):** ఫీడ్ 4 నీడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్‌సిటీ ఐబీఎం మాల్‌లో మెహిందీ పోటీలని ఘనంగా నిర్వహించారు. మహిళల ప్రతిభను వెలికి తీసి వారి నైపుణ్యాలను ప్రొత్సహించడం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని డైరెక్టర్స్ మహ్మద్ దస్తగిరి, సనా ఖాతూన్‌లు అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిబకనబరిచిన బుష్రా




ఫాతిమా మొదటి బహుమతి 5 వేలు, సయ్యదా షాహిస్తా రెండవ బహుమతి 2 వేలు, మూడవ బహుమతి యాసిన్‌బేగంకు వెయ్యి రూపాయలను అందించారు. అనదంగా పాల్గొన్న అన్ని మహిళలకు వారి కృషిని అభినందిస్తు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. భవిష్యత్తులో కూడా మహిళల ప్రతిభను అభివృద్ధి చేసే మరిన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



# మల్యాల పంచాయతీ అభివృద్ధికి కడారి వీరస్వామిని గెలిపించాలని కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**పెద్దపల్లి డిసెంబర్ 7 క్రైమ్ మిర్రర్:** కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా కడారి వీరస్వామిని అధిక మోజారిటీ గెలిపించాలని,పంచాయతీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ జనరల్ సెక్రటరీ సొతుకు సుదర్శన్ కోరారు.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్న కడారి వీరస్వామికి మద్దతుగా ఆదివారం మంచిర్యాల జిల్లాలకు చెందిన కాంగ్రెస్ లీడర్లు,కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% కడారి వీరస్వామి కాంగ్రెస్ పార్టీలో 40ఏళ్లుగా వివిధ హెూదాల్లో పనిచేశాడన్నారు. ఎన్నికల్లో మల్యాల సర్పంచ్గా వీరస్వామిని గెలిపిస్తే రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తాడని చెప్పారు.మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి,ఆయన తనయులు రాష్ట్ర కార్మిక,గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్లకు అనుచరుడిగా సేవలు అందించారన్నారు. కార్మిక మంత్రి వివేక్ ,ఎంపీ వంశీకృష్ణతో ఉన్న సత్సంబంధాలతో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకవస్తాడని చెప్పారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి కడారి వీరస్వామిని గెలిపించాలని అభ్యర్థించారు.ఇంటింటా ప్రచారంలో కాంగ్రెస్ లీడర్లు కడలి శ్రీనివాసరావు,పోలు శ్రీనివాస్,,లూథర్, బిదునూరి శంకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ వద్ద పారిశుధ్య పనుల పరిశీలన

**గండిపేట(క్రైం మిర్రర్):** ఫ్యూచర్ సిటీలో సోమవారం జరగనున్న గ్లోబల్ సమ్మిట్ సమావేశ ప్రాంగణంలో పారిశుధ్య పనులను బండ్లగూడ జాగీరు, నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు బి.శరత్‌చంద్ర, టి.కృష్ణమోహన్‌రెడ్డిలు పరిశీలించారు. పారిశుధ్య కార్మికులతో కలిసి పనులను పర్యవేక్షించి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

